సామాజిక మాధ్యమాలతోనూ మేటి కెరియర్!

ప్రస్తుతం వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సబ్జెక్టులకు సంబంధించిన ఎంతో సమాచారం, విలువైన మెటీరియల్, లైవ్ తరగతులు, వీడియోలు దొరుకుతున్నాయి. పుస్తకాల్లో లభించేదానికి అదనంగా ఈ సమాచారం ఉపయోగపడుతుంది. వీటిని సేకరించేందుకు, స్నేహితులతో పంచుకుంటూ కలిసి చదువుకునేందుకు సోషల్ మీడియా ఖాతాలను వినియోగించుకోవచ్చు. 'కొలాబరేటివ్ లెర్నింగ్'కు ఇవి సమర్థంగా ఉపయోగపడతాయి. బృందంగా నేర్చుకోవడం, ఒకరికొకరు సహకరించుకోవడం వల్ల విద్యార్థుల్లో 'టీమ్ వర్క్ స్కిల్స్' మెరుగవుతాయని ఇప్పటికే అనేక పరిశోధనల్లో రుజువైంది. ఇది వారి నైపుణ్యాభివృద్ధికీ తోడ్పడుతుంది.

> "ఎప్పుడు చూసినా ఆ ఫోన్ పట్టుకుని కూర్చుంటావ్.. కాస్త పుస్తకాలు తీసి చదవొచ్చు కదా!'.. విద్యార్థులున్న ఇళ్లల్లో ఈ మాట తరచూ వినిపిస్తూ ఉంటుంది. అయితే సోషల్ మీడియాను కేవలం కాలక్షేపం కోసమే కాదు.. చదువు కోసం, చక్కటి కెరియర్‌ను నిర్మించుకోవడానికి కూడా ఉపయోగించుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే ఈ ఖాతాలు లేకపోతే మంచి మంచి అవకాశాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది! మరి వీటిని ఎలా ఉపయోగిస్తే ఇవన్నీ చేయొచ్చో ఇవాళ తెలుసుకుందామా..? తెలుసుకున్నాక ఎవరైనా 'ఎప్పుడూ ఫోనేనా' అని ప్రశ్నిస్తే.. దీనివల్ల కలిగే ప్రయోజనాలు మీరూ చెప్పొచ్చు!

చుట్టూ ఏం జరుగుతుందో..

ఇప్పుడు నేర్చుకోవడంలో ఎటువంటి భాషాభేదాలు, స్థానికత సమస్యలు లేవు. విద్యార్థుల ఆలోచనలు ప్రపంచస్థాయికి ఎదుగుతున్నాయి. 'గ్లోబల్ ఎక్స్‌పోజర్' పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సోషల్ మీడియా విభిన్న సంస్కృతులను, విస్తృతమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. దేశాల మధ్య వారధుల్లా పనిచేస్తూ భౌగోళిక పరిమితులను చెరిపేయడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తోంది. తమ ఆలోచనాస్థాయిని, పరిధిని పెంచుకునేందుకు విద్యార్థులకు ఇదో చక్కని మార్గం. వివిధ దేశాల్లో ఉండే పోటీలు, దొరికే స్కాలర్‌షిప్‌లు, ఉన్నతవిద్యా మార్గాలు, అక్కడి జీవనవిధానం.. ఇలా అన్నింటిపైనా అవగాహన పెరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది.

సమాచారానికి..

ఏ కాలేజీ, ఏ కోర్సు, ఏ సబ్జెక్టుకు సంబంధించిన సమాచారాన్ని అయినా.. వీటి ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు దాదాపు అన్ని సంస్థలు, పరిశ్రమలు, రంగాలకు సంబంధించి అధికారిక సోషల్ మీడియా ఖాతాలు ఉన్నాయి. అందులో పనిచేసే నిపుణులు, ఆ రంగంపై ఆసక్తి - అనుభవం ఉన్నవారు కూడా ఎప్పటికప్పుడు తమకు తెలిసిన సమాచారాన్ని పంచుకుంటూ ఉంటారు. ఇటువంటి ఖాతాలను అనుసరించడం ద్వారా కావాల్సిన వివరాలు తెలుసుకోవడంతోపాటు కొత్తగా వస్తున్న మార్పులను గమనించే వీలు కలుగుతుంది. సమాచారం కోసం ప్రత్యేకంగా ప్రతిసారీ వెతుక్కోకుండా తనంతట తానే వచ్చేలా చేసేందుకు సోషల్ మీడియా చక్కని సాధనం.

సందేహాల నివృత్తికి..

సబ్జెక్టులో అయినా.. ఆసక్తి ఉన్న రంగంలోనైనా సందేహాలు వచ్చినప్పుడు అన్నివేళలా సంతృప్తికరమైన సమాధానాలు దొరక్కపోవచ్చు. అటువంటి సమయంలో చాలామంది విద్యార్థులు గూగుల్‌ను ఆశ్రయిస్తుంటారు. అయితే సోషల్ మీడియాలో విద్యార్థులు నిర్వహించుకునే గ్రూప్స్, కమ్యూనిటీల ద్వారా చర్చల్లో ఈ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. ముఖ్యంగా ఈ సంస్కృతి ఇటీవల మరింత పెరిగింది. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు అధికంగా ఈ పద్ధతి అనుసరిస్తున్నారు. అయితే దీన్ని అకడమిక్ తరగతులకు కూడా వర్తింపజేసుకోవడం ద్వారా సబ్జెక్టు మరింత నేర్చుకునే వీలుంటుంది.

పరిచయాలకు..

అధ్యాపకులు, విద్యార్థులు, క్యాంపస్‌లో ఇతర కోర్సుల వారు, అందరితోనూ పరిచయాలు కొనసాగించడం కెరియర్ ఆరంభంలో అవసరమవుతుంది. ఎవరి నుంచి ఎటువంటి ముఖ్య సమాచారం లభిస్తుందో, ఎవరు ఏ సందర్భంలో ఎలా సాయపడగలరో మనకు తెలియదు. అందువల్ల వీలైనంత ఎక్కువమందితో అనుసంధానమై ఉండటం 'నెట్‌వర్కింగ్'కు ఉపకరిస్తుంది. అదే విధంగా కోర్సు పూర్తయ్యాక ఉద్యోగాన్వేషణలోనూ, కెరియర్‌లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంలోనూ ఇలా ఏర్పడే పరిచయాలు తోడ్పడగలవు.

కంటెంట్..

ఇప్పటికే చాలా మంది అధ్యాపకులు, విద్యార్థులు సొంతంగానూ, వివిధ సంస్థల ద్వారా చదువుకు సంబంధించిన ఎన్నో అంశాలపై సొంతంగా కంటెంట్ సృష్టిస్తున్నారు. ఇలాంటి 'యూజర్ జనరేటెడ్ కంటెంట్' లక్షల మంది విద్యార్థులను ఆకర్షించడమే కాదు.. వారిని ఈ ప్రక్రియలో మరింతగా ఎంగేజ్ చేస్తోంది. ఇటువంటి కంటెంట్‌ను వినియోగించుకోవచ్చు.

స్ఫూర్తిమంతంగా..

అకడమిక్‌లో అయినా, పోటీ పరీక్షల్లో అయినా చాలాసార్లు నిరాశగా ఫీలయ్యే సందర్భాలు ఎదురవుతుంటాయి. అలాంటప్పుడు సోషల్‌మీడియాలో కనిపించే ఏదో ఒక పోస్ట్, ఏదో ఒక సక్సెస్ స్టోరీనో మనల్ని ఆ బాధలోంచి బయటపడేయొచ్చు. మరింత ఉత్సాహంగా పనిచేసేలా ప్రోత్సహించవచ్చు. వివిధ పరీక్షల్లో విజయం సాధించిన వారి స్ఫూర్తిగాథలు చదవడం, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా నిలబడి సమస్యలను సాధించిన వారి గురించి తెలుసుకోవడం ద్వారా నిరంతరం స్ఫూర్తి పొందుతూ ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండొచ్చు. ఒత్తిడి అధికమైపోతున్న ఈ కాలంలో ఇది అవసరం కూడా.

అందిపుచ్చుకునేలా..

సామాజిక మాధ్యమాల ద్వారా తాము వెళ్లాలనుకుంటున్న రంగంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడమే కాదు.. 'సెల్ఫ్ మార్కెటింగ్'కూ అవకాశాలుంటాయి. విద్యార్థి తన బలాలు, విజయాలు, లక్ష్యాలు.. ఇలా అన్నింటినీ తెలియజేస్తూ ఒక స్థిరమైన ప్రొఫైల్‌ను తయారుచేసుకోవడం ద్వారా కెరియర్‌లో మరింత ముందుకెళ్లే అవకాశాలను అందిపుచ్చుకున్న వాళ్లవుతారు.

జాగ్రత్తగా..

అయితే ఇలా సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు విద్యార్థులు ప్రొఫెషనల్‌గా ఉంటూనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

- ఫేక్ సమస్య అదీ ఇదీ అని లేకుండా అన్ని రంగాలకూ ఉంటుంది. నకిలీ ఖాతాలు, అబద్ధపు సమాచారం బారిన పడకుండా జాగ్రత్త వహించాలి.
- ప్రవర్తనాపరమైన జాగ్రత్తలూ తప్పనిసరి. ఏది ఎంతవరకూ అవసరమో అంతవరకే స్పందించడం, అనవసరమైన విషయాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడటంతో లేనిపోని ఇబ్బందులు లేకుండా ఉంటాయి.
- సమయపాలన విషయంలో చాలా జాగ్రత్త వహించాలి. సామాజిక మాధ్యమాల్లో ఎంతసేపు గడుపుతున్నాం, ఏం చేశాం అన్నదానిపై మెలకువతో వ్యవహరించాలి.

...చివరిగా, నేటి సమాజంలో సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా బతకడం అంత తేలిక కాదు. అలాగే అన్ని వేళలా అంత అవసరం కూడా లేదు. దాన్ని ఎంతవరకూ, దేని కోసం వినియోగిస్తున్నాం అనే అంశమే ప్రధానం. పరీక్షలూ ఇంటర్వ్యూల సమయంలో పక్కన పెట్టేసినా మిగతా కాలంలో దీన్ని మితంగా, ప్రయోజనకరంగా ఉపయోగించుకోవడం ద్వారా ఎన్నో లాభాలు పొందవచ్చు.

పెట్ కేర్ సెంటర్ పెట్టొచ్చా?

డిగ్రీ చదివాను. జంతువులంటే ఇష్టం. నగరాల్లో పెట్ కేర్ సెంటర్లకు డిమాండ్ ఉంటుందని విన్నాను. నేనూ ఒకటి ఏర్పాటు చేయాలంటే ఎలాంటి అర్హతలుండాలి? - సాత్విక



● మీరు పెట్ కేర్ సెంటర్ ఏర్పాటుచేసేముందు సంబంధిత సెంటర్‌లో కొంతకాలం పనిచేసి ఆ రంగంలో ఉండే సమస్యల గురించి తెలుసుకోండి. అదే సమయంలో ఈ సెంటర్ నిర్వహణకు అవసరమైన మెలకువలు కూడా తెలుసుకోండి. పెట్ కేర్ సెంటర్ పెట్టడానికి ప్రత్యేకమైన విద్యార్హతలు ఏమీ అవసరం లేదు. కానీ డిగ్రీలో జువాలజీ సబ్జెక్ట్ కానీ, యానిమల్ హస్బెండరీలో డిప్లొమా/ సర్టిఫికెట్ గానీ ఉంటే కొంత ఉపయోగకరం. పెట్ కేర్ రంగంలో పనిచేసేవారు తెలుసుకోవాల్సిన విషయాల్లో వివిధ పెంపుడు జంతువుల ఆహారపుటలవాట్లు, వాటి ప్రవర్తన, వివిధ జంతువులకు అవసరమైన వ్యాయామాలు, వాటిని శుభ్రం చేసే విధానాలు, రకరకాల జంతువులకు వచ్చే వ్యాధులు, అవి అనారోగ్యంగా ఉన్నప్పుడు, గాయపడినప్పుడు వాటి ప్రవర్తనలో వచ్చే మార్పులు, జంతువుల శిక్షణ, జంతువులతో కమ్యూనికేషన్ చేయగల సామర్థ్యం అవసరం. జంతువుల యజమానుల సందేహాలకు ఓపిగ్గా సమాధానం చెప్పగల నేర్పు చాలా ముఖ్యం. వీటన్నింటికంటే ముందు జంతువులపై విపరీతమైన ప్రేమ, వాటి పట్ల సహానుభూతి చాలా అవసరం. ఎల్లప్పుడూ పెంపుడు జంతువుల యజమానులతో మంచి సంబంధాలతో ఉండటం, వారికి ఇరవై నాలుగ్గంటలూ ఫోన్‌లో అందుబాటులో ఉండటం ఈ కెరియర్‌కు చాలా ఉపకరిస్తాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

అమ్మాయిలకు ఆసరా

సంతూర్ స్కాలర్‌షిప్పులు

తపన ఉన్నప్పటికీ.. ఎందరో ప్రతిభావంతులు పేదరికం కారణంగా నిరాటంకంగా చదువులు కొనసాగించలేకపోతున్నారు. అందులోనూ ఆడపిల్లల విషయంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక వనరులు లేక ఉన్నతవిద్యలో చేరలేకపోతున్నారు. ఇలాంటి వారిని ఆర్థికంగా ఆదుకొని, చదువులో రాణించేలా ప్రోత్సహించడానికి విప్రో సంస్థ సంతూర్ ఉపకారవేతనాలను అందిస్తోంది. వీటికి ఇంటర్మీడియట్ పూర్తిచేసి, యూజీ కోర్సుల్లో చేరిన బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు.

నేటి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక నేపథ్యం కారణంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో చాలామంది బాలికలు బాల్యంలోనే చదువులకు దూరమవుతున్నారు. ఇలాంటి వారిని ఆర్థికంగా ప్రోత్సహించి, చదువుల్లో రాణించేలా సహాయపడేందుకు సంతూర్ స్కాలర్‌షిప్పులు ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని విప్రో కేర్స్, విప్రో కన్సూమర్ కేర్ అండ్ లైటెనింగ్ గ్రూప్ కలిసి అందిస్తున్నాయి. ఇవి 2016-2017 విద్యా సంవత్సరం నుంచి మొదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్ ఈ నాలుగు రాష్ట్రాల నుంచి ఈ ఏడాదికి 1900 మందికి ఈ ప్రోత్సాహకాలు అందిస్తారు. గత ఏడేళ్లలో 6000 మంది విద్యార్థినులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులూ లేకుండా ఈ తోడ్పాటుతో ఉన్నత విద్యలో రాణిస్తున్నారు. హ్యూమానిటీస్, లిబరల్ ఆర్ట్స్, సైన్స్ కోర్సుల్లో చేరినవారికీ, వెనుకబడిన జిల్లాలకు చెందినవారికీ ఎంపికలో కొంత ప్రాధాన్యం దక్కుతుంది. అకడమిక్ మెరిట్ ప్రాతిపదికన అర్హులను ఎంపిక చేస్తారు.

ఏ అర్హతలుండాలి?

పదో తరగతి, ఇంటర్మీడియట్‌లను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే చదివుండాలి. పేద బాలికలే ఈ స్కాలర్‌షిప్పులకు అర్హులు. 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ లేదా సమాన స్థాయి కోర్సులు పూర్తిచేసినవారై ఉండాలి. అలాగే 2023-24లో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ మొదటి సంవత్సరం కోర్సుల్లో చేరి ఉండాలి. కనీసం మూడేళ్లు, ఆపై వ్యవధితో ఉన్న డిగ్రీ కోర్సుల్లో చేరినవారే ఈ స్కాలర్‌షిప్పు పొందడానికి అర్హులు.

స్కాలర్‌షిప్

ఎంపికైన విద్యార్థినులకు మూడేళ్లు లేదా కోర్సు పూర్తయినంత వరకు ప్రతినెలా రూ.రెండు వేల చొప్పున ప్రోత్సాహం అందిస్తారు. డబ్బు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమవుతుంది. ట్యూషన్ ఫీజు, పుస్తకాలు, ఇతర సదుపాయాల కోసం దీన్ని ఉపయోగించుకోవచ్చు.

SANTOOR WOMEN'S Scholarship
BRIGHTENING WOMEN'S FUTURE

దరఖాస్తు

దరఖాస్తు ఫారాన్ని సంస్థ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, ప్రింటవుట్ తీసుకోవాలి. అందులో పూర్తి వివరాలను నింపి పోస్టు ద్వారా పంపాలి. దరఖాస్తు ఫీజు లేదు.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: విప్రో కేర్స్- సంతూర్ స్కాలర్‌షిప్, దొడ్డకన్నెల్లి, సర్జాపూర్ రోడ్డు, బెంగళూరు - 560035, కర్ణాటక

వెబ్‌సైట్: https://www.santoorscholarships.com/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

పీజీసీఐఎల్‌లో జూనియర్ ఆఫీసర్ ట్రైనీలు

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్) వివిధ రీజియన్/ కార్పొరేట్ సెంటర్లలో 41 జూనియర్ ఆఫీసర్ ట్రైనీ (హెచ్ఆర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు 41

అర్హత: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుంచి బీబీఏ, బీబీఎం, బీబీఎస్.

వయసు: 05.10.2023 నాటికి 27 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు రుసుము: రూ.300. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.

ఎంపిక: రాత పరీక్ష/ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, కంప్యూటర్ స్కిల్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05.10.2023.

రాత పరీక్ష: అక్టోబర్-2023.

వెబ్‌సైట్: https://www.powergrid.in/

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్‌లోని డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ కుమురం బీం ఆసిఫాబాద్ జిల్లా పీహెచ్‌సీల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 20 సివిల్ అసిస్టెంట్ సర్జన్/ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టులు 20

అర్హత: ఎంబీబీఎస్.

వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం, ఐడీవోసీ భవనం, కుమురం భీం ఆసిఫాబాద్‌కు పంపాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 23.09.2023.

వెబ్‌సైట్: https://asifabad.telangana.gov.in/

ట్రిపుల్ ఐటీ శ్రీసిటీలో మేనేజర్, ఐటీ ఇంజినీర్లు

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శ్రీసిటీ కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. మేనేజర్/ అసిస్టెంట్ మేనేజర్, రిజిస్ట్రార్ ఆఫీస్
2. మేనేజర్/ అసిస్టెంట్ మేనేజర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
3. మేనేజర్/ అసిస్టెంట్ మేనేజర్, అకడమిక్ ఆఫీస్
4. మేనేజర్/ అసిస్టెంట్ మేనేజర్, ఐటీ
5. మేనేజర్/ అసిస్టెంట్ మేనేజర్, ప్రొక్యూర్‌మెంట్
6. కన్సల్టెంట్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్)
7. ఐటీ ఇంజినీర్
8. సిస్టమ్ అడ్మిన్/ నెట్‌వర్క్ అడ్మిన్
9. ఆఫీస్ అసిస్టెంట్ (క్లరికల్ కేడర్)
10. కేర్‌టేకర్ (హాస్టల్స్)- బాలికలు/ బాలురు
11. ఎలక్ట్రీషియన్
12. ప్లంబర్

పోస్టులు 12

అర్హత: ఎస్ఎస్సీ, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.

వయసు: 01-09-2023 నాటికి 45 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు పంపాల్సిన ఈ-మెయిల్: careers/staff@iiits.in

ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ: 27/09/2023.

దరఖాస్తు హార్డ్ కాపీ పంపేందుకు చివరి తేదీ: 30/09/2023.

వెబ్‌సైట్: https://www.iiits.ac.in/careersiiits//staff/

వాక్-ఇన్స్

ఎయిమ్స్ మంగళగిరిలో జూనియర్ రెసిడెంట్‌లు

ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో ఉన్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 54 జూనియర్ రెసిడెంట్స్ (నాన్ అకడమిక్) పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టులు 54

అర్హతలు: ఎంబీబీఎస్.

వయసు: 30 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: రాత పరీక్ష, ఒరిజినల్ డాక్యుమెంట్ల వెరిఫికేషన్ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1500. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.1000. దివ్యాంగులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.

ఇంటర్వ్యూ తేదీ: 04-10-2023.

వేదిక: గ్రౌండ్ ఫ్లోర్, అడ్మిన్ అండ్ లైబ్రరీ బిల్డింగ్, ఎయిమ్స్, మంగళగిరి.

వెబ్‌సైట్: https://www.aiimsmangalagiri.edu.in/

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
చదువు, ఈనాడు కార్యాలయం,
అనాజ్‌పూర్,
అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

కస్టమర్ సర్వీస్
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.5,000-8,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 28
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/071be3

ఆపరేషన్స్ అండ్ బ్రాండ్ కమ్యూనికేషన్స్
సంస్థ: లవ్‌కో
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 27
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
internshala.com/i/55bffc

వెబ్ డెవలప్‌మెంట్
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 28
అర్హతలు: హెచ్‌టీఎంఎల్, రియాక్ట్ నైపుణ్యాలు
internshala.com/i/9d091a

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: 7 డాట్స్ స్మార్ట్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 26
అర్హతలు: గ్రాఫిక్ డిజైన్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/d3562a

బిహేవియరల్ సైకాలజీ కౌన్సెలింగ్
సంస్థ: ఫ్యూచర్ స్కిల్స్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 27
అర్హతలు: బిహేవియరల్ సైకాలజీ కౌన్సెలింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/5154d4

ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ క్రియేషన్
సంస్థ: మట్కా పుడ్స్ ఎంటర్‌ప్రైజ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 26
అర్హతలు: కేన్వా, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/dc268e

రిసెప్షనిస్ట్
సంస్థ: లీవరేజ్ సైన్స్ అండ్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 25
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/0f40cd

లీవరేజ్ సైన్స్ అండ్ టెక్నాలజీస్‌లో..

ట్యాలీ అండ్ అకౌంటింగ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 25
అర్హతలు: అకౌంటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, రిపోర్ట్ రైటింగ్, ట్యాలీ నైపుణ్యాలు
internshala.com/i/17f09c

టెలికాలింగ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 25
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/43b2e3

రిక్రూట్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 25
అర్హతలు: రిక్రూట్‌మెంట్ నైపుణ్యం
internshala.com/i/cd4873

బిజినెస్ డెవలప్‌మెంట్
సంస్థ: హోమ్ శిక్షా
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 25
అర్హతలు: బిజినెస్ డెవలప్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/e8eabe

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: డిజిటల్ వర్డ్ ఆఫ్ మౌత్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 22
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/ea7d2b

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: బాలాజీ హైకెమ్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 20
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/a07bd5

విశాఖపట్నంలో

ఇంటీరియర్ డిజైన్
సంస్థ: ఎస్‌జే ఇంటీరియర్స్ డీఎన్‌డీ
స్టైపెండ్: నెలకు రూ.3,500
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 25
అర్హతలు: ఆడోబ్ క్యాడ్, స్కెచింగ్ నైపుణ్యాలు
internshala.com/i/64818e

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: క్లౌడ్ఐ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 22
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్ మార్కెటింగ్, గూగుల్ యాడ్‌వర్డ్స్ నైపుణ్యాలు
internshala.com/i/87ec92